epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 154 | మంగళవారం | 12.11.2024





## ముమ్మరంగా సమగ్ర సర్వే

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శనివారం నుంచి ప్రారంభమైన సంగతి అందరికీ తెలిసిందే. ఇంటింటికీ ఎన్యుమరేటర్లు వెళ్లి ప్రజల వివరాలు నమోదు చేసుకుంటున్నారు. సమగ్ర సర్వే కోసం రూపొందించిన ప్రశ్నలు ఎక్కువగా ఉండడంతో వివరాలు నమోదు చేయడానికి ఎన్యుమరేటర్లకు ఎక్కువ సమయం పడుతోంది. ఇద్దరే ఉన్న కుటుంబం వద్ద అరగంట టైం పడుతుంటే, ఎక్కువ మంది మెంబర్లు ఉన్న కుటుంబం వద్ద అంతకు మించి టైం పడుతోంది. ఇలా ఆలస్యం కావడంతోనే రోజు చేయాల్సిన టార్గెట్ పూర్తి కావడం లేదు. సర్వేలో భాగంగానే సోమవారం జిల్లా కేంద్రమైన జనగామతో పాటు లింగాలఘణపురం, దేవరుప్పల, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి, కొడకండ్ల, జఫర్‌గడ్, నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పలు, చిల్పూర్ మండలాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరిస్తున్నాయి. అయితే జనగామ పట్టణంలో కొందరు అధికారులు ప్రైవేట్ వ్యక్తులను నిర్వహించి సర్వే నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. వారికి ఫాంకు ఇంతా అని రేటు కూడా ఫిక్స్ చేసుకున్నట్టు సమాచారం. - జనగామ, మన చౌరాస్తా



3 లో

### వడ్ల కొనుగోలులో అలసత్వం వద్దు

- రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



2 లో

### సర్వే సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు లాంటిది

- స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్




### అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం

2

- జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ జమున



### వీధి కుక్కల దాడిలో గొర్రెపిల్లల మృతి

2

- బచ్చన్నపేట మండలంలో ఘటన



### చేర్యాలలో మున్సిపల్ మీటింగ్

3

- పలు అభివృద్ధి పనులపై తీర్మానాలు



# మౌకికంగా మాత్రమే వివరాల సేకరణ

- **ఎలాంటి ధ్రువపత్రాల కాపీని ఇవ్వాలిసిన అవసరం లేదు**
- **బ్యాంకు అకౌంట్, ఓటీపీ అడిగితే పోలీసులకి ఫిర్యాదు చేయాలి**
- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :**

జిల్లాలో జరుగుతున్న సమగ్ర సర్వేలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో అడిగిన ప్రశ్నలకు ఎన్యూమరేటర్లు కేవలం ప్రజలు తెలిపిన వివరాలను మాత్రమే నమోదు చేసుకుంటున్నారని.. ఆధార్, ధరణి, బ్యాంకు అకౌంట్ తదితర వాటికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు గాని, జిరాక్స్ లు గాని తీసుకోకూడదని ఎన్యుమరేటర్లకు తెలిపినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేశారు. జాఫర్‌గడ్ మండలం తిమ్మాంపేటలో జరుగుతున్న సర్వేను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలకి గురికావద్దని, సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు కేవలం మౌకికంగా మాత్రమే వివరాలు తెలియజేస్తే సరిపోతుందన్నారు. బ్యాంకు అకౌంట్ , ఓటీపీ ఎవరైనా అడిగితే వెంటనే పోలీసులకి ఫిర్యాదు ఇవ్వాలని ప్రజలకి కలెక్టర్ సూచించారు. వారిపై సత్వరమే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న సైబర్ నేరల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతీ ఎన్యుమరేటర్ కి గుర్తింపు కార్డును జారీ చేశామని తెలిపారు. అలాగే సర్వే ను ఎలా చేయాలి, ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలి తదితర అంశాల మీద జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాల లో సూచనలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు దీనిని ద్రుష్టిలో పెట్టుకొని సర్వే లో ఎన్యుమరేటర్లకు సహకరించాలని కలెక్టర్ కోరారు.





# ఘనంగా అబుల్ కలాం జయంతి

**జనగామ, మన చౌరాస్తా :** భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశ విద్యా వ్యవస్థను అబుల్ కలాం ఆజాద్ తీర్చిదిద్దారని, 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. కార్యక్రమం లో కలెక్టరెట్ ఏవో మన్సూర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం**

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** భారతదేశ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడంలో మౌలానా అబుల్ కలాం చేసిన కృషి చిరస్మరణీయమని జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో (బాలుర 1) సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా ఆయన విధులు నిర్వహించి విద్యా విద్యావ్యవస్థ లో సంస్కరణలను ప్రవేశపెట్టారని కొనియాడారు. భారతరత్న అబుల్ కలాం ఆజాద్ ను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి. రవీందర్ మాట్లాడుతూ మైనార్టీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు అధ్యక్షత వహించగా మున్సిపల్ కౌన్సిలర్ సమద్, కో ఆప్షన్ మెంబర్ మసీఉర్ రెహ్మాన్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు జఫర్ షరీఫ్, అజీమ్ కళాశాల కోఆర్డినేటర్ వీరస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వే సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు

- **అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్**


**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ పరిధిలో గల 14వ వార్డును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా హనుమకొండ రోడ్డులో గత నెలలో వరదల కారణంగా దెబ్బతిన్న డివైడర్ల మరమ్మతుల పనులను తనిఖీ చేసి, డివైడర్లను మరింత వెడల్పుతో నిర్మాణం చేపట్టాలని, అలాగే రోడ్డుపై సెంటర్ లైట్స్ (రిఫ్లెక్టర్ లైట్స్) ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సూపర్‌వైజర్లు, ప్రత్యేక అధికారులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వే సమగ్రాభివృద్ధికి తొలిమెట్టు అని అన్నారు. ఏ ఒక్క ఫార్మ్ పట్ల నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి ఫార్మ్ ను అత్యంత జాగ్రత్తగా నమోదు చేసి, సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఏఈ మహిపాల్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర నేతలను కలిసిన నాయకులు

**చేర్యాల, మన చౌరాస్తా :** బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్ ను సోమవారం చేర్యాల నాయకులు జనగామలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ సంస్థాగత ఎన్నికల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, వడ్ల సెంటర్ల ను తనిఖీ చేసేందుకు ఎంపీ ఈటెల రాజేందర్ జనగామ ప్రాంతానికి వచ్చారు. వారిని కలిసిన వారిలో నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, నర్ర మహేందర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు మన్నె సత్య వర్ధన్, మహిళా నాయకురాలు ఉమారెడ్డి తదితరులు ఉన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెపిల్లల మృతి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కుక్కలు దాడిలో గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన మండలంలోని లింగంపల్లి గ్రామ శివారు పుల్లగుడలో జరిగింది. మండలంలోని లింగంపల్లి గ్రామా శివారు పుల్లగూడకు చెందిన మేడబోయిన(నాగనర్సు) బుచ్చయ్య ఇంటి వద్ద గొర్ల దొడ్డిలో కుక్కలు దాడిచేయగా పది హేను గొర్రె పిల్లలు మృతి చెందగా అయిదు పిల్లలు ప్రాణపాయ స్థితిలో ఉన్నాయి. వీదీ కుక్కల వలన తమకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని లబోదిబో మన్నారు. ప్రభుత్వం అదుకోవాలని లింగంపల్లి ప్రజలు కోరారు.

Local News



# కొనుగోళ్లలో అలసత్వం వద్దు

- సర్వే పక్కాగా చేపట్టాలి
- అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం పరిధిలో గల అయ్యంగార్ పల్లి, పాలకుర్తి, తీగారం, లక్ష్మీనారాయణపురం, మంచుప్పుల గ్రామ పంచాయతీల లోని ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్లను చెక్ చేసి సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని ఆయన తెలిపారు. ధాన్యం బస్తాలను తూకం వేసిన వెంటనే నెట్టు వేసుకొని వాటిపై టార్పాలిన్లతో రక్షణ కల్పించాలని, లారీలు వచ్చిన వెంటనే ధాన్యం బస్తాల లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. ఓపీఎంఎస్ లో రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం బస్తాలు, తదితర కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే అదే మండలం లోని అయ్యంగార్ పల్లి గ్రామంలో నిర్వహిస్తోన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి సమాచారం సేకరిస్తున్న తీరు, నిర్ణీత ఫార్మ్ లో కోడ్ ల వారీగా వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను పక్కాగా చేపట్టాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తీక పూజలు

**జనగామ, మన చౌరాస్తా : జనగామ పట్టణంలోని వైశ్య భవన్ రోడ్లోని శ్రీనగరేశ్వర వాసవీ కన్యకా పరమేశ్వరి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థానం ట్రస్టు చైర్మన్ పర్చూరు గోపయ్య, ప్రధాన కార్యదర్శి బుద్ధ రమేష్, ట్రస్ట్ సభ్యులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, బిజ్జాల నవీన్ పుల్లూరి శ్రీనివాస్, తడకమల నరసింహారావు, రామిని శ్రీనివాసు, జిల్లా హరికిషన్, తోట పాండు, పూజారులు రాఘవశర్మ, అవ్వరు ప్రసాద్ శర్మ, ఈశ్వర్ శర్మ పాల్గొన్నారు.**






## అభివృద్ధి అంశాలపై తీర్మానాలు

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మున్సిపాలిటీలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి అధ్యక్షతన సాధారణ సమావేశం జరగగా పలు అభివృద్ధి అంశాలపై తీర్మానాలు చేశారు. శానిటేషన్, నీటి సరఫరా, విద్యుత్ దీపాలు, వాటి రిపేర్లు, సీసీ రోడ్డు బాగాలేని చోట్ల మరమ్మతు చేయూత పలు అంశాలపై చర్చ జరిగింది. అనంతరం ఈ అన్ని అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, మంగోలు చంటి, పచ్చిమడ్ల సతీష్, సందుల సురేష్, ఇ న్నమ్మ, తార, జుబేదా బేగం, యాట లక్ష్మి, కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి

**పాలకుర్తి , మన చౌరాస్తా :** పాలకుర్తి మండలం విష్ణుపురం గ్రామ సమీపంలో అనంతరెడ్డి ఇంటి ముందు చెట్ల మధ్యలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో పాలకుర్తి ఎస్ ఐ పవన్ కుమార్ వారి సిబ్బంది వెళ్లి పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను పట్టుకున్నారు. పోలీసులను చూసి ఒక వ్యక్తి పారిపోయాడు. వీరి వద్ద నుంచి రూ. 3300లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి , కానిస్టేబుల్ సంపత్ , రాజ్ కుమార్ పాల్గొన్నారు.




## భాషాపండితులకు పదోన్నతులు కల్పించాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** ముషీరాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ అబ్దుల్లా, తిరుమల కాంతి కృష్ణ లు మాట్లాడుతూ అప్గ్రేడ్ కానీ భాష పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా వెంటనే ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భాషలలో విద్యార్థులు రాణిస్తే విద్యార్థుల జీవితంలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అన్నారు. విద్యార్థుల్లో ఈ శక్తిని పెంపొందించడానికి ప్రతి ప్రాథమిక పాఠశాలలో భాషను బోధించే ప్రత్యేక ఉపాధ్యాయుని నియమించాలని అన్నారు. మిగిలిపోయిన భాషా పండితులందరినీ తెలుగు, హిందీ, ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక తెలుగు, ఒక హిందీ, హృదయపూర్వక మంజూరు చేయాలని, 1/2005 చట్టాన్ని రద్దుచేసి పండితులకు నోషనల్ గా సీనియార్టీ అర్హతను కల్పించాలన్నారు. ఈ సందర్భంగా 20 సంవత్సరాలు కలను సాకారం చేయడంలో నాయకులు జరిపిన కృషికి అధ్యక్ష కార్యదర్శులను హైదరాబాద్ శాఖ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు బిక్షపతి, ఉపాధ్యక్షులు దేవేందర్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆమిద్ ఖాన్, జ్యోతి రాష్ట్ర నాయకులుప్రభావతి, షబీర్ భాష, మధుసూదన్, రహ్మాని, తిరుపతయ్య, నసీరుద్దీన్, జహంగీర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## కళ్లెం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మండలంలోని కళ్లెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దళితరత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురాం మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. అందరూ బాగా చదివి కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాలలో ప్రథమ స్థానంలో వచ్చిన వారికి రూ.5 వేల నగదు బహుమతి ఇస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మబ్బు రాజు కుమార్, యువజన నాయకులు నక్కీర్త మహేష్, బాల్నే శేఖర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మబ్బు కన్నయ్య, బీసీ యువజన నాయకులు సిద్దులు, సంపత్, జై భీమ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మబ్బు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్ప 2
## బిగ్ రిలీజ్‌క్ రెడీ..

**మన చౌరాస్తా, సినిమా :** పుష్ప 2 పాన్ ఇండియా ప్రెస్‌మీట్ ఇండస్ట్రీలో కొత్త డిస్కషన్‌కు తెర లేపింది. ఇప్పటికే మన సినిమాకు అదర్ లాంగ్వేజెస్‌లో అనుకున్న స్థాయిలో రిసెప్షన్ ఉండటం లేదన్న కంప్లయిట్స్ ఉన్నాయి. ఇతర ఇండస్ట్రీల్లో తమ సొంత సినిమాలకు ఇస్తున్న ప్రియారిటీ తెలుగు సినిమాలకు ఇవ్వటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరి ఈ పరిస్థితుల్లో పుష్ప 2కు డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్న రేంజ్‌లో థియేటర్లు దొరుకుతాయా? ప్రజెంట్ ఇండియా అంతా పుష్ప మేనియాలో ఉంది. తొలి భాగం బ్లాక్ బస్టర్ హిట్ కావటంతో సీక్వెల్ మీద భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఆ అంచనాలు మరింత పెంచేలా అప్‌డేట్స్ ఇస్తోంది మూవీ టీమ్. తాజాగా నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్స్‌తో పాన్ ఇండియా ప్రెస్‌మీట్ నిర్వహించిన మేకర్స్.. ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమా కానీ రేంజ్‌లో రిలీజ్‌కు ఏర్పాట్లు చేస్తుట్టుగా వెల్లడించారు. కన్నడ మార్కెట్‌లో పుష్పను భారీగా రిలీజ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టుగా వెల్లడించారు. సాండల్‌వుడ్ బిగ్గెస్ట్ మూవీ కేజీఎఫ్‌ను అక్కడ 350 సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రిలీజ్ చేశారు. ఇప్పుడు పుష్పను అంతకు మించి 500 స్క్రీన్స్‌లో రిలీజ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు డిస్ట్రిబ్యూటర్. కానీ కర్ణాటకలో ఆ రేంజ్ రిలీజ్ ఓ డబ్బింగ్ సినిమాకు సాధ్యమేనా అన్న చర్చ జరుగుతోంది. అసలు సాండల్‌వుడ్‌లో డబ్బింగ్ సినిమాలను ఈ మధ్యే అనుమతిస్తున్నారు. ఈ టైమ్‌లో బిగ్ రిలీజ్ అంటే అయ్యే పనేనా? డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న ఈ సినిమాను ఇప్పటి వరకు ఏ ఇండియన్ సినిమా రిలీజ్ కానీ స్థాయిలో భారీగా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నేషనల్ లెవల్‌లో ఆరు భాషల్లో 11,500 స్క్రీన్స్‌లో పుష్ప 2 రిలీజ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు మేకర్స్. ఎంత పెద్ద సినిమా అయినా భారీ వసూళ్లు సాధించాలంటే మాస్ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అవ్వాలి. అందుకే స్టార్ హీరోలంతా మాస్ ఇమేజ్ కోసం కష్టాపడుతుంటారు.

